క్లుప్తంగా

నేడు 3కే రన్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విశ్వ ఆయుర్వేద పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని 3కే రన్ నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నల్లూరి ధరణికుమార్ తెలిపారు. సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం బీఆర్టీఎస్ రోడ్డులోని శారదా కళాశాల జంక్షన్ నుంచి ఘంటశాల కళాశాల జంక్షన్ వరకు 'ఆయుర్వేద ఫర్ పీపుల్ అండ్ ప్లానెట్' థీమ్‌తో ఈ రన్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

అలరించిన భక్తి సంగీతం



విజయవాడ కల్చరల్: కంచికామకోటి పీఠస్థ శారదా చంద్రమౌళీశ్వర, శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శరన్నవరాత్రుల్లో భాగంగా సోమవారం నిర్వహించిన భక్తి సంగీతం అలరించింది. కంచిపరమాచార్యులు శంకర విజయేంద్ర సరస్వతి, సత్య చంద్రశేఖరేంద్రస్వామి ఆశీస్సులతో విఖ్యాత గాయకులు భక్తి గీతాలను మధురంగా ఆలపించారు. ముంబైకి చెందిన రేడియో, టీవీ కళాకారులు వరలక్ష్మి, జి.సుజాత, డి.ప్రసూన, జీహెచ్ రాజ్యలక్ష్మి, ఎస్.దుర్గారాణి పాల్గొన్నారు. దేవాలయ నిర్వాహకుడు డాక్టర్ రామ్మోహనరావు కళాకారులను సత్కరించారు.

మధురంగా వాగ్గేయకార సంకీర్తనం

విజయవాడ కల్చరల్: విజయవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గవర్నర్‌పేటలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం కర్నాటక సంగీత విద్వాంసురాలు ఎస్.వరలక్ష్మి బృందం ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి, త్యాగరాజ స్వామి, పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య, రామదాసు రచించిన కీర్తనలను మధురంగా ఆలపించారు. మెట్రోపాలిటన్ స్పెషల్ జడ్జి సత్యానంద్, కమర్షియల్ కోర్ట్ భూపాల్ రెడ్డి, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా సంగీత విద్వాంసులు ఆ రంగంలో చేస్తున్న కృషిని అభినందించారు.

బహుభాషా గాయకుడు 'ఎస్పీబీ'

విజయవాడ కల్చరల్: ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం బహుభాషా గాయకుడని విశ్రాంత పోలీస్ అధికారి కె. డేవిడ్ రాజు పేర్కొన్నారు. డ్రీమ్ ఆడియో ఆధ్వర్యంలో సోమవారం గాంధీనగర్‌లోని కొత్తా పూర్ణానందం కళావేదికపై బాలసుబ్రహ్మణ్యం 5వ వర్ధంతి కార్యక్రమం, సినీ సంగీత విభావరి నిర్వహించారు. డేవిడ్‌రాజు మాట్లాడుతూ బాలు దాదాపు భారతీయ భాషలన్నిటిలోనూ పాటలు పాడినట్లు తెలిపారు. డ్రీమ్ ఆడియో అధినేత సీహెచ్ నరసింహారావును నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు. గాయకులు అమలారాణి, మల్లీశ్వరి, శిరీష, వసంత్, శ్రీనివాస్ తదితరులు సినీ గీతాలను ఆలపించారు. వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు పరుచూరి విజయలక్ష్మి, చింతకాయల చిట్టిబాబు, బీవీ వీరభద్రరావు, ప్రసూనా రామన్, ఏవీ రమణ పాల్గొన్నారు.

సృజనాత్మక సమితి చైర్మన్‌గా గంగులయ్య

విజయవాడ కల్చరల్: జానపద కళారూపాల అభివృద్ధి కోసం ఒంపూరు గంగులయ్యను సృజనాత్మక సమితి చైర్మన్‌గా ప్రభుత్వం నియమించిందని ఆ సమితి సీఈఓ ఆర్.మల్లికార్జునరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ బరంపార్క్‌లో మంగళవారం ప్రమాణ స్వీకారం జరుగుతుందని పేర్కొన్నారు.



శ్రీదత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో శ్రీబాలా త్రిపుర సుందరీగా అమ్మవారు



మధురానగర్ మెయిన్ రోడ్డులో ..



శివరామకృష్ణ క్షేత్రంలో అమ్మవారు



చల్లపల్లి బంగ్లా సమీపంలో అన్నపూర్ణాదేవిగా ..



శ్రీపర్వతవర్ధనీదేవిగా అమ్మవారు

దేవదేవీ నమోస్తుతే..

- ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
- మొదటి రోజు శ్రీబాలా త్రిపుర సుందరీగా దర్శనమిచ్చిన అమ్మవార్లు

మధురానగర్(విజయవాడసెంట్రల్): నగరంలో సోమవారం శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రాంభమయ్యాయి. అమ్మవార్లని మొదటి రోజు శ్రీబాలా త్రిపుర సుందరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవార్లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

ముత్యాలంపాడు శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శ్రీబాలా త్రిపుర సుందరీదేవిగా పూజలందుకున్నారు. గ్రామదేవత శ్రీగంగానమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని శ్రీబాలా సహిత స్వర్ణకవచాలంకృత గంగానమ్మగా అలంకరించారు. శ్రీదత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో అమ్మవారిని శ్రీధర్మపరిషత్ మహాసంస్థానమ్ ఆధ్వర్యాన శ్రీబాలా త్రిపుర సుందరీగా అలంకరించి పూజలు చేశారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

లోక కల్యాణార్థ లక్ష్మీగణపతి, రుద్ర, శ్రీచక్ర హోమం నిర్వహించారు. శ్రీనాట్యవేద అకాడమీ నాట్యాచారిణి లలితాదేవి శిష్య బృందం శ్రీదత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో చేసిన కూచిపూడి నృత్యాలు భక్తులను అలరించాయి. అలాగే ఆలయంలోని శ్రీనీలకంఠేశ్వరస్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిగింది. 30వ డివిజన్ జీవీఆర్‌నగర్‌లో శ్రీబాలా త్రిపుర సుందరీదేవిగా అలంకరించిన అమ్మవారిని స్థానిక కార్పొరేటర్ బీహెచ్ఎస్‌వీ జానారెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. అలాగే మధురానగర్ పుట్టవీధిలోని స్వయంభూ శ్రీబాలసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో, అంకమ్మతల్లి శక్తిపీఠంలోనూ, మధురానగర్ మెయిన్ రోడ్డులోనూ అమ్మవార్లను బాలా త్రిపుర సుందరీగా అలంకరించి ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చనలు, శ్రీలలితా సహస్రనామ పారాయణం చేశారు.



అంకమ్మతల్లి శక్తిపీఠంలో అమ్మవారికి పూజలు

శివరామకృష్ణ క్షేత్రంలో..

విజయవాడ కల్చరల్: శృంగేరీ పీఠపాలిత శివరామకృష్ణ క్షేత్రంలో దసరా మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. శారదా దేవిని హంసవాహన బ్రాహ్మి, బాలా త్రిపుర సుందరిని త్రిపుర సుందరిగా, ఆదిలక్ష్మిని సంతాన లక్ష్మిగా అలంకరించి పూజలు చేశారు. ధర్మాధికారి హనుమత్ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే కంచి కామకోటిపీఠం శారదా చంద్రమౌళీశ్వర, వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శారదా మాతను బాలా త్రిపుర సుందరిగా అలంకరించారు. అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.

విలేజి కండ్రికలో...

పాయకాపురం(విజయవాడరూరల్): విలేజి కండ్రికలోని యాదవుల బజార్‌లో సోమవారం అమ్మవారు శ్రీబాలా త్రిపుర సుందరీగా భక్తులకు దర్శనమిచ్చారు. 64వ డివిజన్ ప్రజాశక్తి నగర్‌లోని శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో, సుందరయ్యనగర్ వాసవీదేవి ఆలయంలో, రాజీవ్‌నగర్‌లోని కనకదుర్గాదేవి ఆలయం, శ్రీనిదానంపాటి ఆలయంలోనూ అమ్మవారు శ్రీబాలా త్రిపుర సుందరీదేవిగా పూజలందుకున్నారు.



శివకామేశ్వరీ పీఠంలో జ్ఞాపికలతో చిన్నారులు



జీవీఆర్‌నగర్‌లో పూజలు చేస్తున్న కార్పొరేటర్ జానారెడ్డి

కాశీవిశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానంలో..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గవర్నర్‌పేటలోని చల్లపల్లి బంగ్లా సమీపంలో వేంచేసి ఉన్న శ్రీకాశీవిశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణాదేవికి త్రికాలర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. తొలిరోజు అమ్మవారు శ్రీరజత కవచాలంకృత అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేదపండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈఓ సీతారామయ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు.

రత్న రజత కవచాలంకారం

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): స్థానిక సత్యనారాయణపురంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీఅన్నపూర్ణాదేవి అమ్మవారు రత్న రజత కవచాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయం ఎదుట బారులు తీరారు. ఆలయ పండితులు అమ్మవారికి కుంకుమార్చన, భోగనీరాజన, మహా మంత్రపుష్ప కైంకర్యాలు నిర్వహించారు. ఆలయ కార్యదర్శి గంగాధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే సత్యనారాయణపురం ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో గిరివీధిలోని శ్రీవిజయ దుర్గ మందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రత్న రజత కవచాలంకారంలో అన్నపూర్ణాదేవి

స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణీమూర్తి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

అమ్మవారి ఆశీస్సులు అందరికీ అందాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ అందాలని.. ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆకాంక్షించారు. స్థానిక సత్యనారాయణపురం బీఆర్టీఎస్ రోడ్డులోని శ్రీవిజయదుర్గా మందిరంలో ధార్మిక పరిషత్ ఆధ్వర్యాన సోమవారం ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆయన స్థానిక కార్పొరేటర్ శర్వాణీ మూర్తితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ధార్మిక పరిషత్ నాయకులు యల్లాప్రగడ సుధీర్, దోనేపూడి శ్రీనివాస్, చాంద్ శర్మ, హనుమాన్‌ప్రసాద్, లంకా బాబు, కొప్పవరపు మారుతి, ఒగిరాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రామలింగేశ్వరపేట శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో అమ్మవారిని శ్రీపర్వతవర్ధనీదేవిగా అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు తాన్న పూర్ణచంద్రరావు పర్యవేక్షించారు.



విలేజ కండ్రికలో అమ్మవారు

వైభవంగా పుణ్యతిథి మహోత్సవాలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం సాయినాథుని 107వ పుణ్యతిథి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మందిర గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి దంపతులు బాబావారికి విశేషంగా గోక్షీరంతో అభిషేకం నిర్వహించారు. లోక కల్యాణార్థం లక్ష్మీగణపతి, సాయినాథ, రుద్రహోమం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగాయి. హోమంలో గజల్ శ్రీనివాస్‌తో కలిసి గౌతంరెడ్డి దంపతులు పాల్గొన్నారు. తొలుత ముంబాయి నుంచి వచ్చిన గాయకులు ఆలపించిన బాబా కీర్తనలు అలరించాయి. సాయంత్రం లలితా సహస్రనామ పారాయణం, లక్ష్మీసహస్రనామ పారాయణం జరిగింది. కార్యక్రమంలో కోటేశ్వరరావు దంపతులు, మందిర అధ్యక్షుడు పొన్నలూరి లక్ష్మణరావు మందిర కోశాధికారి మండలపర్తి సత్యశ్రీహరి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



రుద్రహోమంలో గౌతంరెడ్డి దంపతులు, గజల్ శ్రీనివాస్ తదితరులు

ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలకు విచ్చేయుచున్న భక్తుల సౌకర్యార్థం అధికారులు ప్రత్యేక లడ్డూ ప్రసాదాల కౌంటర్లను ఏర్పాటు చేశారు. కనకదుర్గ నగర్‌లో 11 కౌంటర్లతో పాటు కెనాల్ రోడ్డులోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సమాచార కేంద్రం వద్ద కూడా ప్రసాదాల కౌంటర్లను భక్తులకు అందుబాటులో ఉంచారు. అలాగే వృద్ధులు, దివ్యాంగులు ప్రసాదాల కౌంటర్‌ల్లో ఇబ్బందులు పడకుండా వారి కోసం కనకదుర్గానగర్‌లోని ప్రసాదాల కౌంటర్‌ను ఆనుకొని మరో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు.

సత్తాచాటిన ఎస్ఆర్ఆర్ విద్యార్థినులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థులు మారుతున్న కాలానుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి సూచించారు. ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో నిర్వహించిన ఎన్విరాన్‌మెంటల్ సస్టయినబిలిటీ ఎగ్జిబిషన్‌లో తృతీయ స్థానంలో నిలిచి రూ. 10వేలు నగదు బహుమతి పొందిన కళాశాల విద్యార్థులను సోమవారం ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు పి.షారోన్, జె.మేఘన సిరి ఎన్విరాన్‌మెంటల్ సస్టయినబిలిటీ, మోడల్ రీయూజ్ ఆఫ్ ప్లాస్టిక్ అంశంలో చేసిన పోస్టర్ ప్రజంటేషన్‌కు తృతీయ స్థానం లభించిందని తెలిపారు. విద్యార్థులను పోటీలకు అనుగుణంగా తీర్చిదిద్దిన కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.స్వప్నను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి.ఎస్.పద్మావతి, సి.హెచ్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

ముగిసిన ఏఐ వర్క్‌షాప్

కళాశాలలో జేకేసీ ఆధ్వర్యాన మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ అంశాలపై వర్‌షాప్ సోమవారం ముగిసింది. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జేకేసీ, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విజయవాడ కల్చరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాటక అకాడమీ, విజయవాడ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో సోమవారం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చింత రామకృష్ణ బృందం కూచిపూడి నృత్యాలు, వయోలిన్ విద్వాంసుడు గండూరి శ్రీనివాసమూర్తి బృందం వయోలిన్ కచేరి, పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు బృందం ఆంధ్రనాట్యం, సప్పా భారతి హరికథ, సత్యం శివం సుందరం సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. సాంస్కృతిక శాఖ మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్ పర్యవేక్షించారు. అలాగే తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమాలను నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, సాంస్కృతిక అకాడమీ చైర్మన్ పొగడపాటి తేజస్విని ప్రారంభించారు. ఎ.సంతోష్ బృందం భరతనాట్యం, అంజనా సుధాకర్ శాస్త్రీయ సంగీతం, అంబిక బృందం కూచిపూడి నృత్యాలను, శ్రీసరస్వతి నాట్యమండలి బృందం చెంచులక్ష్మి యక్షగాన రూపకాన్ని ప్రదర్శించారు.



ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాలలో కచేరి



అమ్మవారి ఉత్సవమూర్తిని ఊరేగింపు చేస్తున్న దృశ్యం



కళాకారుల నృత్యాలు, విన్యాసాలు



శ్రీచక్రపూజ నిర్వహిస్తున్న అర్చకుడు



కలెక్టర్‌కు అమ్మవారి ప్రసాదం అందిస్తున్న ఈఓ



మహామండపంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు



ప్రత్యేక కుంకుమ పూజలో భక్తులు



ఉప్పొంగిన ఇంద్రకీలాద్రి

దసరా శరన్నవరాత్రులు సోమవారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో పండుగ వాతావరణం నెలకొంది. వేలాది మంది భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



ఫైర్ ఇంజిన్‌కు దారి లేనంతగా ప్రోటోకాల్ వాహనాల పార్కింగ్

• నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాయకాపురం(విజయవాడరూరల్): పాయకాపురం సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పి.రవీంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కండ్రిక, ఓల్డ్ పాయకాపురం, బర్మాకాలనీ, నూజివీడు రోడ్డు, మణికంఠనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.